క్లుప్తంగా

ప్రధానాసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా శశిధర్



కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న శశిధర్

ఏలూరు (మెట్రో): ఏలూరు జిల్లా ప్రభుత్వ ప్రధానాసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా ఎం.శశిధర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శనివారం కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌ను మర్యాపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాల సిబ్బంది నిర్దేశించిన సమయానికి ఆసుపత్రికి హాజరై ప్రజలకు వైద్య సేవలందించేలా చూడాలని శశిధర్‌ను ఆదేశించారు.

యాచకురాలికి గాయాలు



చికిత్స పొందుతున్న మహాలక్ష్మి

ఏలూరు (టూటౌన్): రైల్వే స్టేషన్‌లో జారిపడిన యాచకురాలు ఏలూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖ పట్టణంకు చెందిన పిల్లి మహాలక్ష్మి(60) రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫారాలపైనా, అప్పుడప్పుడూ రైలు బండ్లలో భిక్షాటన చేస్తుంటుంది. గతనెల 27న గుర్తు తెలియని రైలు బండిలో ప్రయాణిస్తూ ఏలూరువైపు వస్తూ గత మూడు రోజులుగా ఏమి తినకపోవడంతో అనారోగ్యానికి గురై భీమడోలు రైల్వే స్టేషన్‌లో పడిపోయింది. దీన్ని గుర్తించిన గ్యాంగ్ మ్యాన్ 108కు సమాచారం ఇవ్వడంతో ఏలూరు ప్రభుత్వాసుపత్రికి శనివారం తరలించారు. మహిళ చేతికి, తలకు గాయాలు కావడంతో వైద్యులు చికిత్స చేస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. రైల్వే ఎస్సై డి.నరసింహారావు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేపట్టారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి

గణపవరం: సీఎం వైఎస్ జగన్ మత్స్యకారుల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శనివారం గణపవరంలో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంలో 60 శాతం సబ్సిడీపై చేపల రవాణా వాహనాలను లబ్ధిదారులకు అందజేశారు. వాటిని వాసుబాబు జెండా ఊపి ప్రారంభించారు.

అర్హులందరికీ సంక్షేమ లబ్ధి

ఎమ్మెల్యే ఆళ్ల నాని



10వ సచివాలయం పరిధిలో నిర్వహించిన గడపగడపకు కార్యక్రమంపై సమీక్షిస్తున్న ఎమ్మెల్యే నాని

ఏలూరు (టూటౌన్): అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలని, ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని వైఎస్సార్‌సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆళ్ల నాని అధికారులను ఆదేశించారు. స్థానిక శ్రీరామ్ నగర్ క్యాంపు కార్యాలయంలో 47వ డివిజన్ 10వ సచివాలయం పరిధిలో జూన్ 24, 25 తేదీల్లో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై శనివారం ఆయన అధికారులతో సమీక్షించారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను నిశితంగా పరిశీలించి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ఇంటిపట్టాల మంజూరు, రేషన్ కార్డుల జారీ, కుటుంబ సభ్యుల విభజన, సదరం సర్టిఫికెట్లు, పెన్షన్లు, పారిశుధ్య, విద్యుత్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. రోడ్లు, డ్రెయిన్లు, ఇతర ఇంజినీరింగ్ పనులకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ప్రజలకు మెరుగైన పాలన, అందరికీ సంక్షేమ ఫలాలు అందించే క్రమంలో అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్ల పాత్ర కీలకమన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా అర్హత ఉన్న ఏ ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందలేదనే ఫిర్యాదులు రావడానికి వీల్లేదని అన్నారు. ఈ సందర్భంగా 10వ సచివాలయం పరిధిలో రూ.35 లక్షల విలువైన వివిధ అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంక్రాంతి వెంకట కృష్ణ, డిప్యూటీ మేయర్ ఎస్.సుధీర్‌బాబు, డిప్యూటీ కమిషనర్ రాధ, మార్కెట్ యార్డు చైర్మన్ నెరుసు చిరంజీవులు, కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్ గురునాథ్, పిహో కృష్ణమూర్తి, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



సలీంకు రూ.80 వేల చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే నాని

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. స్థానిక 47వ డివిజన్‌లో గడపగడపకు కార్యక్రమంలో భాగంగా జెండా చెట్టు రోడ్‌లోని షేక్ సలీం అనారోగ్య సమస్యను గుర్తించి, సీఎం కార్యాలయం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. దీంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.80 వేలు మంజూరయిందని, ఈ మేరకు చెక్కును నాని శనివారం తన క్యాంపు కార్యాలయంలో బాధితుడు సలీంకు అందజేశారు. కార్యక్రమంలో మెడికల్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ దిరిశాల వరప్రసాదరావు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబంలోనూ ఆనందం

ఏలూరు రూరల్ : ఏలూరు మండలం కోటేశ్వరదుర్గాపురం గ్రామంలోని 300 కుటుంబాల్లోని 255 కుటుంబాలు సంక్షేమ పథకాల లబ్ధి పొందాయని, దీంతో ప్రతి ఒక్క కుటుంబంలోనూ ఆనందం వ్యక్తమవుతోందని మండల ప్రత్యేక అధికారి, డీఆర్వో ఏవీఎన్ఎస్ మూర్తి అన్నారు. శనివారం కోటేశ్వరదుర్గాపురంలో ప్రారంభమైన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కోటేశ్వరదుర్గాపురాన్ని కోటి మంది ఈశ్వరలతో కూడిన దుర్గమ్మ ఊరుగా కొనియాడారు. తహసీల్దార్ బి.సోమశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుల, ఆదాయ, నివాసిత, కౌలురైతు అర్హత, ఆధార్ అనుసంధానం తదితర 11 అంశాల గల ప్రభుత్వ సేవలను ఇంటికే చేర్చడం వల్ల పేదలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వర్రి లక్ష్మీదుర్గ మాట్లాడుతూ సచివాలయం, ఆర్బీకే, నాడు – నేడు నిధులతో పాఠశాల అభివృద్ధి, సీసీరోడ్లు ప్రభుత్వం నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా 255 మంది పలు రకాల పత్రాల కోసం దరకాస్తులు చేసుకోగా, 225 మందికి డీఆర్వో చేతుల మీదుగా అర్హత పత్రాలను అందజేశారు. తొలుత కొబ్బరి మొక్కలు నాటారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎం.సరళకుమారి, ఎంఈఓ ఆర్ రంగయ్య, ఎంఏఓ జీవనసంధ్య, పశువైద్యాధికారి ఎం.లక్ష్మి, వైఎస్సార్‌సీపీ నేత వర్రి నారాయణ, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



కోటేశ్వరదుర్గాపురంలో ధ్రువపత్రాలు అందుకున్న గ్రామస్తులు

కల్వర్టు నిర్మాణంతో పేదలకు మేలు

ఏలూరు రూరల్: చాటపర్రు రెవెన్యూ పరిధి తిమ్మారావుగూడెంలో పేదల ఇళ్ల నిర్మాణాలకు అనుకూలంగా కల్వర్టు నిర్మించారు. ఎంపీపీ పెన్మత్స శ్రీనివాసరాజు ఆదేశాలతో సుమారు రూ.4 లక్షలు మండల పరిషత్ నిధులతో పంట కాలువపై చేపట్టిన కల్వర్టు నిర్మాణం ఇటీవల పూర్తయింది. దీనికి అనుసంధానంగా కొంతమేరకు గ్రావెల్ రోడ్డు నిర్మించారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణ సామగ్రి ఈ కల్వర్ట్ ద్వారా సులువగా తరలించుకుంటున్నారని వైఎస్సార్‌సీపీ నాయకుడు బోడిగడ్ల శ్రీను సంతోషం వ్యక్తం చేశారు.



తిమ్మారావుగూడెం పంటకాలువపై నిర్మించిన కల్వర్టు

చిన్నారుల అల్లూరి వేషధారణ ప్రదర్శన



అల్లూరి సీతారామరాజు వేషధారణ ప్రదర్శనలో చిన్నారులు

ఏలూరు (టూటౌన్): మన్యం విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ఉత్సవాలు, 100వ వర్ధంతి సందర్భంగా ఏలూరులో బాలల సంఘం ఆధ్వర్యంలో శనివారం అల్లూరి సీతారామరాజు వేషధారణ ప్రదర్శన నిర్వహించారు. ఫైర్‌స్టేషన్ సెంటర్లోని హేలాపురి సూపర్ మార్కెట్ వద్ద నుంచి ప్రభుత్వాసుపత్రి మీదుగా మధులత సెంటర్ వరకు బాలల సంఘం నాయకులు ఎస్.గంగాభవాని, జి.శారద, డి.లావణ్య, బి.గంగాభవాని, ఏవీఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావుల ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ సీతారామరాజు అతిచిన్న వయస్సులోనే బ్రిటీష్ పరిపాలన ప్రమాదాలను గ్రహించి గిరిజన ప్రాంత ప్రజలను సమీకరించి స్వాతంత్ర పోరాటంలో భాగస్వామి అయ్యారని కొనియాడారు. సీతారామరాజు స్ఫూర్తితో దేశ భక్తిని అందరూ పెంపొందించుకోవాలన్నారు. వివిధ పాఠశాలల హైస్కూల్స్ విద్యార్థులు అల్లూరి సీతారామరాజు వేషధారణలో ఆకట్టుకున్నారు.



మొక్క నాటుతున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ

పర్యావరణాన్ని పరిరక్షించాలి

పెదవేగి : పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. శనివారం పెదవేగి మండలం జానంపేటలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన జానంపేట ప్రధాన రహదారి పక్కన మొక్కలు నాటారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ ప్రసాద్, వైస్ చైర్మన్ పెనుమాల విజయ్ బాబు, పార్టీ ఏలూరు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు, జానంపేట సర్పంచ్ చల్లా చక్రధర్ రావు, మాజీ సర్పంచ్ జానంపేట బాబు, తహసీల్దార్ ఎస్ నాగరాజు పాల్గొన్నారు.

నేడు నడిపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం

పెదవేగి : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల సచివాలయ కన్వీనర్ కేశన సతీష్ అన్నారు. పెదవేగి మండలం నడిపల్లి సచివాలయ పరిధిలో ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటల నుంచి రాత్రి 9.30 వరకు నిర్వహించే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పాల్గొంటారని ఆయన చెప్పారు. ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సతీష్ కోరారు.

పోలవరం ప్రాజెక్టుతో అన్ని జిల్లాలకూ మేలు



సభలో మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

ఏలూరు (టూటౌన్): రాష్ట్రంలోని 26 జిల్లాలకూ పోలవరం ప్రాజెక్టు మేలు చేస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. నిర్వాసితుల సమస్య పరిష్కారం కాకుండా పోలవరం ప్రాజెక్టు పూర్తికాదని ఆయన చెప్పారు. పోలవరం పోరుకేక పాదయాత్ర 12వ రోజు శనివారం ఏలూరులో నిర్వహించారు. స్థానిక ఆర్‌ఆర్‌పేట పార్కు వద్ద నిర్వహించిన సభలో శ్రీనివాసరావు మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యను ప్రధాని మోదీ వెంటనే పరిష్కరించాలని కోరారు. ఇళ్లు, ఉపాధి, భూములు కోల్పోతున్నవారిని ఆదుకుని భరోసా ఇవ్వాలన్నారు. ఈనెల నాలుగో తేదీన విజయవాడ సభ అనంతరం పోలవరం నిర్వాసితుల సమస్యపై కార్యాచరణ ప్రకటించనున్నట్టు ఆయన చెప్పారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు పరిహారం నిధులు కేంద్రం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ మోదీ ఇవ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, సీపీఐ నేతలు పాల్గొన్నారు.

వైద్యులకు ఘన సత్కారం

ఏలూరు (టూటౌన్): డాక్టర్స్ డే సందర్భంగా రాష్ట్ర మెడికల్ బోర్డు సభ్యుడు డాక్టర్ దిరిశాల వరప్రసాద్‌ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఏలూరు అర్బన్ తరుపున శనివారం ఘనంగా దుశ్శాలువాతో సత్కరించి మెమెంటో బహూకరించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఏలూరు అర్బన్ అధ్యక్షుడు లక్కోజు గోపి మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాత్రి, పగలు తేడా లేకుండా వైద్య పరంగా సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయమని చెప్పారు. ప్రతినిత్యం పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్న దిరిశాల వరప్రసాద్ సేవలు అభినందనీయమన్నారు. పశ్చిమబెంగాల్‌కు చెందిన డాక్టర్ బీపీరాయ్‌ను స్మరించుకుంటూ జూలై ఒకటిన డాక్టర్స్ డే నిర్వహించుకుటున్నామని చెప్పారు. కార్యక్రమంలో బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు విఠల్ కుమార్, యేసురాజు, యాదవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉక్కుసూరి గోపాలకృష్ణ, తూర్పుకాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు అబ్బిరెడ్డి రంగ ముత్యాలు, నాగవంశీయుల సంఘం అధ్యక్షులు బాయి వెంకట్రావు, జిల్లా అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, ఆదిబాబు, మడల ప్రసాద్, యువజన నాయకులు ఈదలాడ నాని తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ ఆఫీసర్‌కు సత్కారం

జిల్లా రెడ్‌క్రాస్ కార్యాలయంలో డాక్టర్ ఆర్ఎస్ఆర్‌కే వరప్రసాదరావును రెడ్‌క్రాస్ సిబ్బంది, మానవత సభ్యులు ఘనంగా సత్కరించారు. డాక్టర్ వరప్రసాదరావు రెడ్‌క్రాస్ మెడికల్ ఆఫీసర్‌గానేకాకుండా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని అందుకే డాక్టర్లని దేవుడు తర్వాత దేవుడంటారని చెప్పారు.



వరప్రసాద్‌ను సత్కరిస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఏలూరు అర్బన్ నాయకులు



మోతేవారి తోట పార్కులో డాక్టర్లను సన్మానిస్తున్న వాకర్స్

వరప్రసాదరావు పలు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ పాల్గొంటూ తన వంతు సాయం చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి బి.బెన్ని, మానవత సభ్యులు కడియాల కృష్ణారావు, రత్నాకరరావు, మేతర అజయ్ బాబు, కేవీ రమణ, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇలలో దేవుళ్లు వైద్యులే

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): నగరంలో వివిధ సంస్థల ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిబద్ధతతో పని చేస్తున్న పలువురు వైద్యులను సన్మానించారు. మోతేవారి తోటలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నమస్తే పార్కులో శనివారం రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ ఆర్‌వీవీఎస్‌డీ ప్రసాదరావు, పీఎంపీ పట్నాయక్‌లను దుశ్శాలువాలతో సత్కరించారు. పార్కు అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షురాలు బెజ్జం నిర్మల కుమారి మాట్లాడారు. ఏఎస్ఆర్ స్టేడియం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్యులు తిరుమల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తుంపాల వెంకటేశ్వరరావు, అసోసియేషన్ కార్యదర్శి పి.జగదీశ్వరరావు, కోశాధికారి ఎం.బాలసుబ్రహ్మణ్యం, 2వ డివిజన్ కార్పొరేటర్ నరసింహారావు పాల్గొన్నారు. లయన్స్ జిల్లా నాయకుడు అమరశ్రీ నగరంలోని పలు ఆసుపత్రులను సందర్శించి వైద్యులు పి.విజయ భాస్కర రెడ్డి, ఎంఎల్‌వీ ప్రసాద్, ఎ.శివసాయి భరద్వాజ్, ఎంఎల్ఎస్‌జే స్వరూప్ రెడ్డిలను సత్కరించారు.

పథకాలతో పేదల జీవితాల్లో మార్పు



కొక్కిరాయిలంకలో పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

ఏలూరు రూరల్ : వైఎస్సార్‌సీపీ పేదల సంక్షేమ ప్రభుత్వమని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. శనివారం సాయంత్రం ఆయన ఏలూరు మండలం కొక్కిరాయిలంకలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఎన్ని ఆర్థిక సమస్యలు ఎదురైనప్పటికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని కొనియాడారు. అమ్మఒడి, జగనన్న భరోసా, వైఎస్సార్ ఆసరా, విద్యా దీవెన, జగనన్నకాలనీ ఇళ్ల నిర్మాణం వంటి పథకాలు పేదల జీవితాల్లో ఎంతో మార్పు తెచ్చిందని చెప్పారు. తొలుత ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజలు పొందిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ తోకల అమల, వైఎస్సార్‌సీపీ నాయకులు తేరా ఆనంద్, మండల కొండలరావు, అశోక్ కుమార్, మండల పరిషత్, సచివాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైలు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఏలూరు (టూటౌన్): రైలు నుంచి జారిపడి తీవ్రగాయాలపాలై చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే ఎస్సై డి.నరసింహారావు శనివారం చెప్పారు. వివరాలిలా ఉన్నాయి. గత నెల ఒకటో తేదీన ఏలూరు నుంచి విశాఖపట్టణం వెళుతున్న రైలులో ప్రయాణిస్తూ భీమడోలు రైల్వే స్టేషన్ సమీపంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి జారి పడ్డాడు. తీవ్ర గాయాలపాలైన అతనిని 108 అంబులెన్స్‌లో ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. ఇతని వయస్సు 55 నుంచి 60 ఏళ్ల మధ్య ఉంటుందని, మృతుని వివరాలు తెలిసిన వారు తన సెల్ నంబర్ 95020 97672 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

జూదరుల అరెస్ట్

లింగపాలెం : లింగపాలెం మండలం కె.గోకవరం గ్రామంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడులు చేపట్టారు. సెబ్ టాస్క్‌ఫోర్స్ సీఐ కృష్ణ ధనరాజు, ఎస్సై అల్లూరయ్య తన సిబ్బందితో దాడులు చేసి పేకాట ఆడుతున్న 11మంది అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.31,150 నగదు స్వాధీనం చేసుకున్నారు.

షాపులో వదిలివేసిన నగదు సంచి అప్పగింత



నగదు సంచిని వృద్ధురాలి కుటుంబ సభ్యుడికి అప్పగిస్తున్న మల్లిపూడి రాజు

ఏలూరు (టూటౌన్): నగరంలోని బ్యాంకు లో జమ చేసుందుకు దెందులూరు మండలం చల్లిచింతలపూడికి చెందిన ఎం.సుబ్బలక్ష్మి అనే మహిళ తెచ్చిన డ్వాక్రా సంఘం డబ్బుల సంచిని స్థానిక పాతబస్టాండ్ సమీపంలోని ఓ ఫ్యాన్సీ షాపులో వదిలి వెళ్లిపోయింది. ఆ సంచిని బస్సులో వదిలి వేశాననుకుని కుటుంబ సభ్యులతో కలిసి ఎంత వెదికినా ప్రయోజనం లేకపోయింది. అయితే ఫ్యాన్సీ షాపు యజమాని, సామాజిక కార్యకర్త మల్లిపూడి రాజు ఆ సంచిని పరిశీలించగా అందులో రూ.50 వేల వరకు నగదు, వెండి పట్టీలు, మందుల చీటీలు ఉన్నాయి. చీటీలపై ఉన్న నెంబర్‌కు ఫోన్ చేయడంతో ఆమె కుటుంబ సభ్యులు తెలుసుకుని శనివారం రాత్రి ఫ్యాన్సీ షాపుకు వచ్చి వివరాలను తెలుపడంతో రాజు నగదు సంచిని వారికి అందజేశారు. వారు రాజును అభినందించారు.

తాటాకిల్లు దగ్ధం

పోలవరం రూరల్ : పోలవరం మండలం జిల్లేళ్లగూడెంలోని కుంకాల గ్రామంలో శనివారం సోయం సరస్వతికి చెందిన తాటాకిల్లు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా దగ్ధమైంది. ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, జెడ్పీటీసీ కలుము హేమకుమారి, సర్పంచ్ కోటం గంగాదేవి బాధితురాలిని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. తహసీల్దార్ పి.సుమతి 30 కేజీలు బియ్యం, నిత్యవసర వస్తువులు అందజేశారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	84	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	34	చిక్కుడు కాయలు	--
వంకాయలు (కాంతులు)	44	చామదుంపలు	44
వంకాయలు (తెలుపు)	40	ములక్కాడలు	07-10
బెండకాయలు	30	కంద	46
పచ్చిమిర్చి	80-100	బీట్‌రూట్	40
కాకర కాయలు	58	కీరా దోస	60
బీరకాయలు	40	ఫ్రెంచ్‌బీన్స్	--
బీరకాయలు (పందిరి)	50	అల్లం	130-220
క్యాబేజీ	24	కొత్తిమీర (కట్ట)	20-35
క్యారెట్	38	పాలకూర	12
దొండకాయలు	36	చుక్కకూర	12
బంగాళదుంపలు	24	తోటకూర	10
ఉల్లిపాయలు	20	గోంగూర	07
గోరుచిక్కుడు	44	పుదీనా	05
దోసకాయలు	18-22	బఠాణీ	--
ఆనబకాయ (1)	15-20	క్యాప్సికమ్	74
పొట్లకాయ(1)	15	చిలకడదుంప	44

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	02
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	14
ఏలూరు - బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	04
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	22

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.45	4820	03
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	01
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	01
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4804	01
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	06
ఏలూరు - బీహెచ్ఈఎల్	22.15	34820	04
ఏలూరు -బీహెచ్ఈఎల్	09.00	4794	34
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు -విశాఖపట్నం	22.00	4838	33
ఏలూరు -తిరుపతి	16.00	4830	33